ఘనంగా బాదం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర: మంత్రి సీతక్క




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 237 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 24 ఆగస్టు 2025


## స్థానిక ఎన్నికల నిర్వహణకు

# ప్రభుత్వం ఓకే..!!

**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం**

**తెలంగాణలో స్థానిక సమరం...**

**బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సరికొత్త వ్యూహం!**

**రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ల సవరణ బిల్లు**

**బిల్లు ఆమోదం ఆలస్యమవుతున్నందున ప్రత్యామ్నాయ మార్గం ఎంపిక**

**42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ నిశ్చయం**




**హైదరాబాద్,ఆగస్టు 23 (పీసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతకు రాష్ట్ర ప్రభుత్వం తెరదించింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఈ క్రమంలో, అధికార కాంగ్రెస్ పార్టీ తన తరఫున పోటీ చేసే అభ్యర్థుల్లో 42 శాతం సీట్లను బీసీ వర్గాలకు కేటాయించి ఎన్నికల బరిలోకి దిగనుంది.రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం రూపొందించిన బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. ఈ ప్రక్రియకు మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో, ఎన్నికలను ఆలస్యం చేయడం సముచితం కాదని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో, చట్టపరమైన ఆమోదం కోసం వేచి చూడకుండా పార్టీ స్థాయిలో రిజర్వేషన్లను అమలు చేసి ప్రజాతీర్పు కోరాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే స్థానాల్లో 42 శాతం టికెట్లను బీసీ అభ్యర్థులకే కేటాయించనుంది. బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూనే, ఎన్నికల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంది.గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పీఏసీ, టీపీసీసీ అడ్వైజరీ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో స్థానిక



సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహంపై చర్చించినట్లు సమాచారం.

## మాదేశ ప్రయోజనాలే

# మాకు ముఖ్యం

### ట్రంప్ ఆంక్షలపై జైశంకర్ రియాక్షన్

**మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి**

**పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్**

**ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు**

**ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న జైశంకర్**





## రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలి

**అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్**

**ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన**

**గత 11 ఏళ్ల సంస్కరణలతో 350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని**

**సామాన్యుడి జీవితాన్ని స్పేస్ టెక్నాలజీ సులభతరం చేస్తోందని వెల్లడి**




## 12 మంది సీఎంలపై క్రిమినల్ కేసులు

**సీఎం రేవంత్‌రెడ్డిపై 89 కేసులు**

**స్టాలిన్‌పై 47.. చంద్రబాబుపై 19**

**ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా వెల్లడించిన ఏడీఆర్**



**న్యూఢిల్లీ, 23 (పీసిడబ్ల్యూ న్యూస్):**దేశంలోని 30 మంది ముఖ్యమంత్రుల్లో 12 మంది తమపై క్రిమినల్ కేసులున్నాయని ప్రకటించారు. దీనికి సంబంధించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫామ్స్ (ఏడీఆర్) సంస్థ వెల్లడించింది. తనపై 89 కేసులున్నాయని సీఎం రేవంత్ రెడ్డి **మిగతాది 2లో...**

## సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

**రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయండి**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కెటిఆర్ లేఖ**

**హైదరాబాద్,ఆగస్టు 23 (పీసిడబ్ల్యూ న్యూస్):** సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ.101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీ-ఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. మిగతాది 2లో...






## ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

**అబద్ధాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి**

**-తప్పకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా**

**అబద్ధమనిచెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్**

## బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి.. అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు

**వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**

**హైదరాబాద్, 23 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి.. పక్కాగా ప్లాన్ చేసి.. ఎనిమిదేండ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు- నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇవాళ వెల్లడిం చారు. అయితే సహస్ర హత్యకు కారణమైన బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. మిగతాది 2లో...



## తక్షణం యూరియా సరఫరా చేయండి

**ఆర్‌ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ తో తుమ్మల**




## 5 లక్షలతో ఇంటి నిర్మాణం అసాధ్యం

**కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి**

**మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ**

**మల్కాజిగిరి సమస్యలపై చర్చ**

**హైదరాబాద్,ఆగస్టు 23(పీసిడబ్ల్యూ న్యూస్):**బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..మిగతాది 2లో...



# తక్షణం యూరియా సరఫరా చేయండి

### ఆర్‌ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్‌తో తుమ్మల



**హైదరాబాద్,ఆగస్టు 23 (పీసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రానికి ఆర్‌ఎఫ్‌సిఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రి తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముందుగా కనీసం 50 శాతం యూరియాను ఈ వారంలోనే పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఎఈర ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని తుమ్మల అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్‌ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ మరియు ఎన్‌ఎఫ్సిఎల్ తెలంగాణసేల్స్ మేనేజర్, రాజేశ్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి యూరియా కొతపై వారితో చర్చించారు.

# మాదేశ ప్రయోజనాలే మాకు ముఖ్యం

**న్యూఢిల్లీ,ఆగస్టు 23 (పీసిడబ్ల్యూ న్యూస్):** రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు- వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు- ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ -టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్- అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్-అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు- కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు' అని జైశంకర్ పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11నాటి దాడికి సూత్రధారి బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. పలు దేశాల సైన్యాలు ఏవిధంగా పని చేస్తున్నాయనే విషయంపై జై శంకర్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు అవకాశవాద రాజకీయాలపై దృష్టి పెట్టినప్పుడు.. అవి అలా చేస్తూనే ఉంటాయి. అందులో కొన్ని వ్యూహాత్మకంగా లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉండవచ్చని అన్నారు. ఇలాంటివి చూస్తున్నప్పుడు అమెరికాతో మనకు ఉన్న బలమైన సంబంధాలు ఏంటీ- ఏవి ముఖ్యమైనవనే అంశాలపైనా భారత్ దృష్టి సారిస్తుందన్నారు.మరోవైపు అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- తాము చెత్త పనులన్నీ చేస్తున్నామని అన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, చివరకు అది పొరబాటు- అని అర్థమైందన్నారు. ఈ క్రమంలోనే పాక్ సైన్యాధికారి ఇటీ-వల రెండుసార్లు వాషింగ్టన్‌లో పర్యటించడం, తదనంతరం ట్రంప్ యంత్రాంగం పాక్‌పై సానుకూల ధోరణి అవలంబించడం ఆ రెండు దేశాల సాన్నిహిత్యాన్ని స్పష్టం చేస్తోంది.



# ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

**బెంగళూరు,ఆగస్టు 23 (పీసిడబ్ల్యూ న్యూస్):** ధర్మస్థల వ్యవహారం అంతా తూచ్ .. అన్నట్లుగా తయరయ్యింది. కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల సామూహిక మృతదేహాలు ఖననం కేసు కీలక మలుపు తిరిగింది. వందలాది మృతదేహాలను స్వయంగా తన చేత్తోనే ఖననం చేశానని ఫిర్యాదు చేసిన మాస్క్ మ్యాన్ భీమా అసలు రంగు బయటపడింది. పారిశుద్ధ్య కార్మికుడు ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలు బూటకమేనని సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించిన మాస్క్ మ్యాన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ధర్మస్థల ఆలయ పరిసరాల్లో సుమారు 100కు పైగా మృతదేహాలను ఖననం చేశానంటూ భీమా 15 రోజులుగా ఆడుతున్న నాటకానికి సిట్ బృందం తెరదించింది. మాయమాటలతో వ్యవస్థను నమ్మించి విచారణలో పదేపదే తన వాదనలు మార్చిన భీమా చివరకి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడు. దీంతో ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందం పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అదుపులోకి తీసుకుంది. ఇంత డ్రామా ఆడటానికి కారణాలేంటని రాబట్టేందుకు సిట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. విచారణ అనంతరం భీమాను కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ కేసులో మరో కీలక వ్యక్తి అయిన బెంగళూరుకు చెందిన సుజాత భట్‌పైనా విచారణ కొనసాగుతోంది. ఆమె, తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థలలో అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. కానీ, తాజాగా ఆమె ఆ ఆరోపణలను తిరస్కరించింది. దీంతో సుజాతను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధర్మస్థల శైవ క్షేత్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన భీమా అనే వ్యక్తి కొన్నాళ్ల క్రితం సంచలన ఆరోపణలు చేశాడు. 1995 నుండి 2014 మధ్య లైంగిక వేధింపులకు గురై హత్య చేయబడ్డ 100కు పైగా మహిళలు, పిల్లల మృతదేహాలను తాను పూడ్చిపెట్టానని.. 2014లో తమ కుటుంబంలోని ఓ యువతిని లైంగికంగా వేధించి హత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశ వ్యాప్తంగా కలకలం చెలరేగింది. పశ్చాతాపం వెంటాడుతుండటంతోనే ఈ ఫిర్యాదు చేసినట్లు- భీమా వివరణ ఇచ్చుకున్నాడు. దీంతో ప్రభుత్వం దర్యాప్తు కోసం ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందాన్ని రంగంలోకి దింపింది. భీమా చెప్పిన ప్రకారం పలు చోట్ల సిట్ అధికారులు తవ్వకాలు జరిపారు. కేవలం రెండు ప్రదేశాల్లోనే కొన్ని ఎముకలు కనిపించాయి. స్పష్టమైన ఆధారాలు లభించకపోవడంతో సిట్ అధికారులకు ఫిర్యాదుదారుడైన భీమా ఆరోపణలపై అనుమానం రేకెత్తింది. దీంతో లోతుగా దర్యాప్తు నిర్వహించగా ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడయ్యాయి. విచారణలో భీమా కూడా మాట మార్చాడు. వేరెవరో ఒక పుర్రె ఇచ్చి పోలీసులకు ఇమ్మన్నారని.. కోర్టులో పిటిషన్ కూడా వారే వేయించారని.. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉన్నానని అతడు పేర్కొనడంతో సిట్ అధికారులకు దిమ్మతిరిగి పోయింది. దీంతో ఇదంతా డ్రామాగా గుర్తించి భీమాను అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు- పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేయడంతో దేశమంతా ఉలిక్కిపడింది. ఇకపోతే ధర్మస్థల పుణ్యక్షేత్రంపై అనవసర ఆరోఫలు చేయడం తగదని బీజేపీ నాయకులు శుక్రవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

# 5 లక్షలతో ఇంటి నిర్మాణం అసాధ్యం

(మొదటి పేజి తరువాయి)

కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని ఈ-టె-ల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమెంట్ పక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు.అలాగే, ఐదు లక్షల రూ.లతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటు-ందని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిపెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60-80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదని అన్నారు. శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో ఉఈ సమావేశం ఏర్పాటు- చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించక పోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై కూడా ఈటల స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గూర్చి, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి చూపడం సరైనదా కాదని పేర్కొన్నారు. అంతేకాక, ఈటల రాజేందర్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ-, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.

# రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలి

### అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

**న్యూఢిల్లీ,ఆగస్టు 23 (పీసిడబ్ల్యూ న్యూస్):** భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం 'జాతీయ అంతరిక్ష దినోత్సవం' సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రధాని కొనియాడారు. "భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు.అంతరిక్ష సాంకేతికత ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనలోనూ భాగమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "పంటల బీమా పథకాల కోసం శాటిలైట్ ఆధారిత అంచనాలు, మత్స్యకారులకు ఉపగ్రహాల ద్వారా సమాచారం, విపత్తుల నిర్వహణ, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటా వాడకం వంటివి సామాన్యుడి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి" అని ఆయన వివరించారు.భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కృషితో త్వరలోనే భారత్ 'గగన్‌యాన్' మిషన్‌ను ప్రయోగిస్తుందని, రాబోయే కాలంలో మన దేశం సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) కూడా నిర్మిస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో నూతన తరం సంస్కరణలను కొనసాగించేందుకు ప్రభుత్వానికి సంకల్పం ఉందని చెబుతూ, యువతకు అపార అవకాశాలు కల్పించే ఈ రంగం వృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రైవేట్ సంస్థలను ప్రధాని ఆహ్వానించారు.

# బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి.. అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు

(మొదటి పేజి తరువాయి)

ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్‌ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు- నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీకరించేందుకు నిందితుడు.. రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు- పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహ్రస హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారించామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు- అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30-8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిందన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని.. ఓటీటీలో క్రైమ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థ్రిల్లర్ మూవీలు చూడ్డాం అలవాటు- చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్పు అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు. ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేల్ కూడా చనిపోయిం దని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేల్ బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు. కేవలం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చడంతో.. దాన్ని దొంగిలించాలని స్కెచ్ వేశాడని.. చోరీ చేస్తుండగా సహస్ర చూడడంతో చంపేశాడని పోలీసులు వివరించారు.

# సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

(మొదటి పేజి తరువాయి)

అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు- ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు-, అవగాహన లోపంతో ఎస్-ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ 3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ.35.48 కోట్లు- బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కేటీఆర్ తెలిపారు. టీ-జీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లిం చలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపా డటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ సీఎం భట్టికు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# 12 మంది సీఎంలపై క్రిమినల్ కేసులు

(మొదటి పేజి తరువాయి)

ప్రకటించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ తనపై 47 కేసులున్నాయని తెలపగా, ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు తనపై 19 కేసులున్నాయని ప్రకటించారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తనపై 13 కేసులున్నాయని తెలపగా, తనపై 5 కేసులున్నాయని జార?ండ్ సీఎం హేమంత్ సొరేన్ ప్రకటించారు.మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పై 4, హిమాచల్ ప్రదేశ్ సుఖ్వీందర్ సింగ్‌పై 4, కేరళ సీఎం పినరాయి విజయన్‌పై 2, పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌పై ఒక క్రిమినల్ కేసు ఉన్నట్లు ప్రకటించారు. కనీసం 10 మంది సీఎంలు తమపై హత్యాయత్నం, కిడ్నాపింగ్, లంచాలకు సంబంధించిన అత్యంత తీవ్రమైన నేరారోపణలు ఉన్నట్లు ప్రకటించారు. కనీసం ఐదేళ్ల శిక్షపడే కేసుల్లో అరెస్టై 30 రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజు ప్రధానినైనా, ముఖ్యమంత్రినైనా, మంత్రులనైనా పదవుల్లోంచి తొలగించే బిల్లును కేంద్రం తీసుకొచ్చిన నేపథ్యంలో ఈ కేసుల వివరాలు బయటకు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల సందర్భంగా ఆయా ముఖ్యమంత్రులు ప్రకటించిన అఫిడవిట్‌ల ఆధారంగా ఏడీఆర్ ఈ వివరాలు సేకరించింది.

# ఘనంగా బాదం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు

**• సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క • శుభాకాంక్షలు తెలియజేసి అభిమానం చాటుకున్న నాయకులు, కార్యకర్తలు**




**ములుగు ఆగస్టు 23 (పీసిడబ్ల్యూ న్యూస్):** రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు శనివారం ములుగు జిల్లా కేంద్రంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క శాలువా కప్పి బాదం ప్రవీణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ ములుగు అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాదం ప్రవీణ్‌పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. జిల్లా కళాకారులు కూడా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా బాదం ప్రవీణ్‌ను అందరూ అభినందించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆయన పుట్టినరోజు వేడుకలు ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఘనంగా జరిగాయి. తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ బాదం ప్రవీణ్ అందరి ప్రేమ, మద్దతు తనకు శక్తినిస్తోందని పేర్కొన్నారు.

# పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర: మంత్రి సీతక్క








**ములుగు ఆగస్టు 23 (పీసిడబ్ల్యూ న్యూస్):** మారుమూల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రతి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లతో పాటు అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు మండలంలోని బండరుపల్లి ఎస్సీ కాలనీలో 29 లక్షలతో 6 సీసీ రోడ్ల పనులు, జాకరం గ్రామంలో 58.50 లక్షలతో 11 సీసీ రోడ్లు, కాలువల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థుల కోసం 30 లక్షల విలువైన మినీ బస్సును ప్రారంభించారు. మల్లంపల్లి మండలంలోని శ్రీనగర్ కొత్త గ్రామ పంచాయతీ భవనం (20 లక్షలు), సోక్ పిట్ (92 వేల రూపాయలు), మల్లంపల్లి ఎస్సీ ప్రాంతాల్లో 61 లక్షలతో 12 సీసీ రోడ్లు, మహమ్మద్ గౌస్ పల్లి గ్రామంలో 60.50 లక్షలతో 14 రోడ్లు ,కాలువల పనులు, 10 లక్షలతో స్లాబ్ డ్రైనేజ్ కల్వర్టు, 15 లక్షలతో నిర్మించిన విలేజ్ హాట్ (వెజిటబుల్ మార్కెట్)లిలికు మంత్రి శంకుస్థాపన చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ “ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు మాత్రమే కాకుండా ప్రధాన రహదారులను విస్తరించడం జరుగుతుంది. రాష్ట్రంలోని ఇండ్లు లేని నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం. ప్రతి మహిళా సంఘంలో చేరి వడ్డీ లేని రుణాలు పొందాలి. బ్యాంకుల ద్వారా వ్యాపారాలు చేసి ఆర్థికంగా ఎదగాలి. గత ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్లతో పనుల జాతర కొనసాగుతోంది. మల్లంపల్లి గ్రామాన్ని జేడి మల్లంపల్లి మండలంగా ఏర్పాటు చేశాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఉన్నాం” అని తెలిపారు. కూలీలకు గౌరవం కల్పిస్తూ 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కార్మికులను మంత్రి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీరాజ్ ఈఈ అజయ్, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధుల పట్ల వారి కన్న పిల్లలు అలసత్వం వహిస్తే చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారు





**• న్యాయమూర్తి ఎం. హేమలత**
**• జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్**

**మెదక్ జిల్లా,ఆగస్టు 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, మెదక్ జిల్లా నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలోప్రపంచ వృద్ధ దినోత్సవం పురస్కరించుకొని కౌడిపల్లి మండల్ తునికి డి రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఓల్డ్ ఏజ్ హోంలో ప్రపంచ వృద్ధ దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ వారు విచ్చేసి ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగావృద్ధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వృద్ధుల బాగోగులను అడిగి తెలుసుకోవడం జరిగింది,అనంతరం సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం కన్న తల్లిదండ్రుల వృద్ధుల బాగోగులను, వారి ఆలనా పాలన పూర్తి బాధ్యత కన్న పిల్లలపైనే ఉంది అన్నారు, చిన్నతనం నుండి పిల్లలని కన్న తల్లిదండ్రులు అల్లరి ముద్దుగా ఎటువంటి కష్టాలు లేకుండా పెంచి పెద్ద చేయడం జరుగుతుందని, నేటి సమాజంలో తల్లిదండ్రులను పట్టించుకోకుండా ఇబ్బందుల గురి చేస్తున్నారు,తరచూ పత్రికలలో సామాజిక మాధ్యమాలలో కోర్టుల దృష్టికి వస్తున్నటువంటి ఉదాంతాలు నిర్మూలించి చట్టాలను ప్రతి పౌరుడికి తెలియజేసివారికి ఉన్నహక్కునుచట్ట బద్ధంగా సద్వినియోగం చేసుకోవడం కోసం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థద్వారామండల్ లీగల్ సర్వీస్ కమిటీనర్సాపూర్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటుచేసి తగుచట్టాలను పరిచయం చేస్తూసీనియర్ సిటిజన్ లను నిర్లక్ష్యంచేసేవ్యక్తులకు చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారని,వారు సంపాదించినటువంటి, స్థిర, చరస్తులను తిరిగివారి కన్న తల్లిదండ్రుల పేరుపై బదిలైహించబడుతుందని తెలియజేయడం జరిగింది, అనంతరం ట్రస్టులో ఉన్నటువంటి వృద్ధుల బాగోగులు చూసుకోవడానికి చెల్లించే డబ్బుల వివరాలు,భోజన వివరాలు అడిగి తెలుసుకుని, వారు నివసించే గదులను పరిసరాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వృద్ధులు మాట్లాడుతూ రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ లో మా బాగోగులు మంచిగా చూసుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల తహశీల్దార్ జి.కృష్ణ, కౌడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రంజిత్ రెడ్డి, రామనాయుడు చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ డా.ఎం.దేవేందర్ రెడ్డి,ఓల్డ్ ఏజ్ హోమ్ వాలంటర్ కే.జగదీష్, లీగల్ సర్వీస్ సిబ్బంది, వృద్ధులు, పాల్గొనడం జరిగింది.

# టీ స్టాలో టీ తాగుతూ , ప్రజలను పలకరించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్




**మహబూబాబాద్ జిల్లా ఆగస్టు24(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మరిపెడలోని ఓ టీ స్టాల్‌లో మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి సత్యవతి రాథోడ్ మరిపెడ నుండి కురవి వెళుతూ రోడ్డు పక్కన టీ స్టాల్ లో టీ తాగారు . కొద్దిసేపు అక్కడే వెయిట్ చేసి మీడియా మిత్రుడు విష్ణు,పార్టీ నేతలతో కాసేపు ముచ్చటించారు.సత్యవతి రాథోడ్ కనిపించడంతో అటువైపు వెళ్లే ప్రజలు వారిని చూసేందుకు రాగ , చిరునవ్వుతో పలకరిస్తూ వారి బాగోగులు అడిగి తెలుసు కున్న సత్యవతి రాథోడ్ వారి వెంట బిఆర్ఎస్ నాయకులు బోడ శ్రీను నాయక్ మన్యు పాట్ని తదితరులు ఉన్నారు.

# మల్లంపల్లి మండలంలో మంత్రి సీతక్క పర్యటన






**మల్లంపల్లి మండల ప్రతినిధి, ఆగస్టు24(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో మంత్రి సీతక్క పర్యటన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మండలంలోని శ్రీనగర్ గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలతో మాట్లాడిన ఆమె, ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తోందని, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు శ్రీనగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అజ్మీర మాన్ సింగ్ ఉపాధ్యక్షుడు తుత్తూరు రాజు నెమలిపూరి శ్రీనివాస్ బిలావత్ మల్లమ్మ కామ రమేష్ కొట్టే ఆనంద్ గుగులోతు లచ్చిరాం గుగులోతు శ్రీను గుగులోతుశంకర్ నాయక్ బిలావత్ దేశ్య మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గొల్ల కురుమలను అక్రమ అరెస్టులు చేసి ఉద్యమాన్ని ఆపలేరు

**• జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె అనిల్ యాదవ్**



**చిట్యాల ఆగస్టు 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం గొల్ల కురుమలు అందరు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గొల్ల కాపరులను పట్టింపు చేయకుండా ప్రభుత్వ వైఖరిని కండిస్తూ భూపాలపల్లి జిల్లా జేడీ కార్యాలయ ముట్టడికి భయలుదెరగ ముందస్తుగా తెల్ల వారు జామున పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సంధర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె అనిల్ యాదవ్ మాట్లాడుతూ గొర్ల మేకలకు నట్టల మందులు పంపిణీ చేయాలి గొర్ల మేకల మేత కోసం559బి1016 జీవోల ప్రకారం ప్రభుత్వ భూములు సొసైటీలకు ఇవ్వాలి ఆలాగే వివిధ ప్రమాదాలో చనిపోతున్న గొర్ల కాపరులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియో మరియు గొర్ల మేకలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమల సంఘం మండల అధ్యక్షులు మర్రి నరేష్ యాదవ్ సంఘం అధ్యక్షులు కోడారి రవి యూత్ అధ్యక్షులు వేముల హరీష్ యాదవ్ సంఘం జిల్లా నాయకులు కట్టే కొల్ల రాజు కోశాధికారి యదండ్ల మహేష్ యాదవ్ పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత డిసిపి నల్లమల రవి

**హన్మకొండ ఆగస్టు 23(పిసిడబ్ల్యు న్యూస్):** కేంద్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత డిసిపి నల్లమల రవికి భారత ప్రభుత్వం అత్యు త్తమ సేవలు అందించిన సేవలను గుర్తిస్తూ ఇండియ న్ పోలీస్ మోడల్ ను నల్లమల రవి కమిషనర్ ఆఫ్ పోలీస్ కి ప్రకటించిన సందర్భంగా దుర్గాశక్తి మెగా టెక్స్టైల్ (కాకతీయ మెగా స్టార్ పార్కు) చింతలపల్లి గీసుకొండ వారు నల్లమల రవి నీ సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ తనకు ఈ అవార్డు వచ్చినందుకు సంతోషాన్ని వ్యక్తం చేసినా రు అలాగే సమాజ సేవ కోసం ముందు ముందు నా వంతు కృషి ఉంటుందని తెలిపినారు సంస్థ చైర్మన్ మస్న కుమారస్వామి సూరత్ మరియు సొసైటీ సెక్రటరీ పెద్దూరు మహేష్ ట్రెజర్, కట్ల కోమల్ రెడ్డి జనరల్ సెక్రెటరీ వర్క్ రంజిత్ కుమార్ కమిటీ సాదుల శైలజ విజయ్ కుమార్ మాచర్ల యాదగిరి గుండా కోటేశ్వర్ యాకూబ్ రెడ్డి, కృప సాగర్ శ్రీనివాస్ రెడ్డి వస్త్ర పరిశ్రమకు సంబం ధించిన తదితర కార్యవర్గ కమిటీలు కలిసి సన్మానిం చడం జరిగింది.



PCW తెలుగు దినపత్రిక
ఆదివారం 24 ఆగస్టు 2025

# ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలి...

- పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలి.
- జాయింట్ కలెక్టర్ అరుణశ్రీ కి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వినతి.
- రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ధర్నా...




**రామగుండం,ఆగస్టు23(పీసీడబ్ల్యూ న్యూస్):** రామగుండం మున్సిపల్ కార్యాలయం ముందు పారిశుధ్యం పనులు నిర్వహణలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జాయింట్ కలెక్టర్ అరుణశ్రీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ ఉమ్మడి జిల్లా కమిటీ నాయకులు ఈసంపల్లి రాజేందర్ హాజరై మాట్లాడుతూ, గ్రామాల్లో ఉన్నటువంటి మురికి కాలువలు, రోడ్ల మరమ్మతులు, పూర్తిస్థాయిలో శుభ్రం చేయకపోవడం వల్ల గ్రామాల్లోడ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్ర వ్యాప్తంగాపారిశుధ్య పనుల నిర్వహణలో ప్రభుత్వం విఫలం అవడం వల్ల దోమలు ఈగలు విపరీతంగా పెరిగి ప్రజలు జ్వరాలు సోకి తీవ్ర ఇబ్బందులకు గురై ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం కార్పొరేషన్ వ్యాప్తంగా జనాభా పెరుగుదల దృష్ట్యా కార్మికుల సంఖ్యను పెంచి గ్రామాల్లోపారిశుద్ధ్య పనుల వేగవంతం పై దృష్టి సారించాలన్నారు. రామగుండం కార్పొరేషన్ వ్యాప్తంగా ఉన్నటువంటి హెల్త్ సెంటర్లలో 24 గంటలు ప్రత్యేక వైద్య చికిత్సలు జరిగేలా, వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండేలా మలేరియా, డెంగ్యూ, అంటు వ్యాధులు ప్రబలకుండా చికిత్సలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఆరోగ్యం పై అశ్రద్ధ వహిస్తున్నటువంటి అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అప్రమత్తంగా వ్యవహరించాలని శానిటేషన్ వర్క్ ముమ్మారం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా నాయకులు పుల్లూరి నాగభూషణం, గూడూరి వైకుంఠం, కలువల రాయమల్లు, ఇనుగాల రాజేశ్వర్, చిలుక రాజు ఇరికిల్ల శ్రీనివాస్, ఊడిగమ్మ, స్వరూప, స్పందన,రమ, దేవమ్మ, పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- పాదయాత్ర కాదు పనికిరాని యాత్ర

**గంగాధర, ఆగస్టు 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు గంగాధర మండలం మధురనగర్ గ్రామంలో అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ............అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు.6 గ్యారంటీల అమలు పేరుతో 420 హామీలు ఇచ్చి రైతులను, మహిళలను, యువతను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.రైతు రుణమాఫీ విషయంలో రెండు లక్షల వరకు ఎలాంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి, ఇప్పుడు రైతులను అప్పుల బారిన పడేసారని అన్నారు. అదేవిధంగా మహిళలకు ప్రతినెల రూ.2500 ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి, ఇప్పటివరకు ఆ హామీని అమలు చేయలేదని తెలిపారు. వృద్ధులకు 4000 పెన్షన్, ప్రతి ఆడబిడ్డకు తులం బంగారం, ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రతి రైతుకు 15వేల రైతు భరోసా, కౌలు రైతులకు భరోసా వంటి అనేక హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారానే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ



ఇప్పటివరకు ఒక్క గ్రామంలోనూ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించలేదని అన్నారు. గ్రామపంచాయతీలకు నూతన భవనాలను నిర్మించడంలో మరియు అంగన్వాడి కేంద్రాలు నిర్మాణం ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తే కాంగ్రెస్ పార్టీ గ్రామాలలో ప్రారంభోత్సవాల చేసుకుంటూ తమ నిధులను చెప్పుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం అని చెప్పుకోవడం చాలా సిగ్గుచేటని ఈ సందర్భంగా అన్నారు.రేపు గంగాధర మండలంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర ఎందుకు చేస్తున్నారో ముందుగా చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చారో శ్వేతపత్రం విడుదల చేసిన తర్వాతే పాదయాత్ర చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రజలు,మహిళలు, యువత పాదయాత్రను అడ్డుకుంటారని హెచ్చరించారు. గంగాధరలోని నారాయణపూర్ నిర్వాసితులను ఆదుకుంటామని, అలాగే ఇక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని, చెప్పిన హామీలను స్థానిక ఎమ్మెల్యే నెరవేర్చలేదని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేవలం మాటలకే పరిమితమయ్యారు. చొప్పదండి నియోజకవర్గం లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించిన తర్వాతే ఈ ప్రాంతంలో పాదయాత్ర చేయాలని స్పష్టం చేశారు.గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ పార్టీ కూడా రైతుల సమస్యలను పరిష్కరించలేకపోయిందని, వారి పాలనలో యూరియా కోసం రైతులు కష్టపడి విషయం, రుణమాఫీ చేయకపోవడంతో ఆత్మహత్యలు చేసిన రోజుల్ని మరువలేమన్నారు. టీఆర్ఎస్ చేసిన పాపాలే ఇప్పుడు రైతులను అప్పుల ఊబిలోకి నెట్టాయని విమర్శించారు.బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలూ ప్రజలను మోసం చేసి సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చాయని, బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పినట్టుగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కూ ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు.జిల్లా కోశాధికారి వైద రామానుజం,మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్, మోడీ రవీందర్,గాజుల మల్లేశం, బండ నరసింహారెడ్డి, ఎడెల్లి పరుశురాం, చిల్ల శ్రవణ్, మహేష్, మాజీ మండల అధ్యక్షులు కోల అశోక్, ఎడవెల్లి శశిధర్ రెడ్డి, తుమ్ నారాయణ, సదాల భాస్కర్, శ్రీపతి రాజేంద్రప్రసాద్, మల్యాల వినయ్ సాగర్, సుద్దాల రవీందర్ రెడ్డి, పెంచాల రాములు, గాలిపల్లి శ్రీనివాస్, మోతే నరసింహారెడ్డి, పోచంపల్లి నరేష్, శ్రీకాంత్, రేండ్ల శ్రీనివాస్, వోడ్నాల రాజు, బొమ్మకంటి రాజిరెడ్డి,తాళ్ల రాజశేఖర్, విజయేందర్ రెడ్డి, దేశెట్టి శ్రీనివాస్, పెరుక శంకర్, అనిల్, వేముల గంగయ్య, తదితర మండలాల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజా సమస్యలను పట్టించుకోరా: ఎర్రం శ్రీనివాస్

- రోడ్డుపై మురుగునీటి సమస్యకు పరిష్కారం లేదా..?



**ఉప్పల్, ఆగస్టు23 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** ఉప్పల్ సర్కిల్ పరిధిలో రామంతపూర్ కేసీఆర్ నగర్ నుండి నాగోల్ మెట్రో స్టేషన్ వెళ్లే అంతర్గత ప్రధాన రోడ్డు పై మురుగునీరు ప్రవహిస్తుందని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ మూడు నాలుగు నెలలుగా డంపింగ్ యార్డ్ దగ్గర మురుగు నీరు రోడ్డు పై ప్రవహిస్తుందని రోడ్డుపై వెళ్లే బాటసారులకు మరియు వాహనదారుల కు ఈ సమస్యతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, మురుగునీరు బట్టల పై పడి దుర్గంధపు వాసనతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నదని, మురికి నీరు పై దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలకు మలేరియా, డెంగు జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని ఉప్పల్ సర్కిల్ జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, ప్రజా సమస్యలను అధికారులు పట్టించుకోరా అని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను వెంటనే తీర్చాలని పలుమార్లు అధికారులకు తెలిపిన అధికారులు మాత్రం ప్రజా సమస్యలను పట్టించుకోరా అని ప్రశ్నించారు.ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిచో ఉప్పల్ సర్కిల్ జిహెచ్ఎంసి ఆఫీస్ ముందు ధర్నా చేపడతామని ఎర్రం శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు కుమారస్వామి, జగన్మోహన్, వెంకట్ చారి, రాజు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఈనెల 26న కేంద్రమంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా సైకిళ్ల పంపిణీ...

- మానకొండూర్ ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో సైకిళ్ల పంపిణీకి ఏర్పాట్లు...
- ప్రోగ్రాం ఏర్పాట్ల పనులను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...






**మానకొండూర్,ఆగస్టు23(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూరు నియోజకవర్గ పదవతరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈనెల 26న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా సైకిళ్లను అందించడానికి శ్రీకారం చుట్టారు.మానకొండూరులోని ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో సైకిళ్ల పంపిణీకి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు శనివారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ప్రోగ్రాం ఏర్పాట్ల పనులను, సైకిళ్ల పంపిణీ స్థల వేదికను పరిశీలించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే సరస్వతీ పుత్రులందరికీ, విద్యార్థినీ, విద్యార్థులకు మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాం లో భాగంగానే మానకొండూరు నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను ఈనెల 26 మంగళవారం రోజున ఉదయం 11:30 గంటలకు అందించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థినీ విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా సైకిళ్లను పంపిణీ చేస్తారని తెలిపారు. ముఖ్యంగా ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని, ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక,ఆటోలు, బస్సులు వెళ్లే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కర్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి,దండు కోమురన్న , మానకొండూరు మండల బిజెపి అధ్యక్షులు కంది రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీఏ స్లాట్ బుకింగ్‌లో

# విద్యార్థుల గోడు

- తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష్యం.
- విజయ్ కుమార్ నారమళ్ళ గురుదక్షిణ అధ్యక్షులు.
- బీసీలతో సమానంగా
- ఎస్సీలు కూడా 1200 కట్టాల్సిందే
- ముందైతే స్లాట్ బుకింగ్ చేసుకోండి
- డబ్బులు తర్వాత ఇస్తాం
- తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం
- విద్యార్థుల జీవితాలు నాశనం
- ఒకవైపు రియంబర్స్మెంట్ లేదు
- స్లాట్ బుకింగ్ లో ముక్కు పిండి వసూలు

**కరీంనగర్,ఆగస్టు23(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే సహాయం ఇప్పుడు శాపంగా మారిందని చెప్పాలి. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను ఆదుకోవడానికి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం సకాలంలో అమలు కాకపోవడం, విద్యాశాఖలో సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీకి అడ్డుకట్ట వేసేవారు లేకపోవడంతో, మరోవైపు అధికారుల నిర్లక్ష్యం పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది.**ఎంబీఏ స్లాట్ బుకింగ్‌లో అధిక వసూళ్లు** ఇటీవల ఎంబీఏ స్లాట్ బుకింగ్ ప్రక్రియలో జరుగుతున్న మోసాలు విద్యార్థులను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. వాస్తవానికి, బీసీ విద్యార్థులకు రూ.1200, ఎస్సీ విద్యార్థులకు రూ.600 మాత్రమే స్లాట్ బుకింగ్ రుసుముగా చెల్లించాలి. కానీ, కరీంనగర్‌లోని కొన్ని మీ-సేవ కేంద్రాలు ఎస్సీ విద్యార్థుల నుంచి కూడా రూ.1200 వసూలు చేస్తున్నాయి. ఇది ఎందుకు అని ప్రశ్నిస్తే, మీసేవ నిర్వాహకులు "ప్రభుత్వాన్ని అడగండి, మీ పేరు మీద ఇంతే ఉంది" అని నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారు. కుల ధ్రువీకరణ పత్రం చూపించినా కూడా అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు.ఈ విషయంపై విద్యార్థులు ఈసెట్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేస్తే, వారు కూడా "ముందు స్లాట్ బుక్ చేసుకోండి, తర్వాత సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ సమయంలో డబ్బులు తిరిగి ఇస్తాం" అని సమాధానం చెప్పడం మరింత ఆశ్చర్యం కలిగించే విషయం. ముందుగా అధిక డబ్బులు వసూలు చేసి, తర్వాత తిరిగి ఇవ్వడం అనే ప్రక్రియ అర్థం లేనిదిగా కనిపిస్తోంది. ఇది కేవలం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా, వారి ఆర్థిక భారాన్ని పెంచుతోంది.**ప్రభుత్వ నిర్లక్ష్యం, ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీనిర్లక్ష్యం:** రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం, ఆ వ్యవస్థను పర్యవేక్షించే నాథుడు లేకపోవడం వల్ల ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థలు, మీ-సేవ కేంద్రాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి.ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలు: ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడం వల్ల చాలా ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనివల్ల పీజీ లాంటి ఉన్నత చదువులు చదవాలనుకునే పేద విద్యార్థులు వెనుకబడుతున్నారు.విద్యార్థుల జీవితాలపై ప్రభావం: ఈ ఆర్థిక భారం, ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తోంది. మధ్యలోనే చదువు ఆగిపోవడమే కాకుండా, వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతోంది. ఇది ఆర్థిక నష్టాన్ని మాత్రమే కాకుండా, విద్యార్థుల మానసిక స్థైర్యాన్ని కూడా దెబ్బతీస్తుంది.ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణమే దృష్టి సారించి, విద్యార్థులకు న్యాయం చేయాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను పరిష్కరించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. లేకపోతే ఉన్నత విద్య అనేది కేవలం ధనవంతులకు మాత్రమే అందుబాటులో ఉండే పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## పాఠశాలలో వనమహోత్సవం





**చిట్యాల ఆగస్టు 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో ZPHS చిట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో MEO కోడెపాక రఘుపతి మరియు శ్రీరామ్ రఘుపతి ఆధ్వర్యంలో ఘనంగా వనమహోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా MEO రఘుపతి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు విధిగా పాఠశాలలో, గృహాలు, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని తద్వారా ముందు తరాలను కాపాడుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు బొమ్మ రాజమౌళి, నీలిమా రెడ్డి , కల్పన ,విజయలక్ష్మి, ఉస్మాన్ అలీ, సాంబారు రామనారాయణ, సుజాత, శ్రీనివాస్, శంకర్, ఫిజికల్ డైరెక్టర్ సూధం సాంబమూర్తి, మౌనిక, బుజ్జమ్మ, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సివిల్ అసిస్టెంట్ సర్జన్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**చిట్యాల, ఆగస్టు 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల సామాజిక ఆరోగ్య కేంద్రము మరియు మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రము నందు తాత్కలిక గౌరవవేతన ప్రాతిపదికన సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు మరియు సివిల్ అసిస్టెంట్ సర్జన్లుగా పని చేయడానికి ఆసక్తి వున్నవారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సూపరింటెండెంట్ డిస్ట్రిక్ట్ హెడా క్వార్టర్ హస్పిటల్స్ జయశంకర్ భూపాలపల్లి డాఎం ఎ. శ్రీకాంత్ తెలిపారు. ఈ నెల 24వ తేది నుండి 26వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వివరించారు. 28వ తేది రోజున ఇంటర్వ్యులు నిర్వహిస్తామన్నారు. దరఖాస్తులు సమర్పించుటకు మరియు ఇతర వివరముల కొరకు సామజిక ఆరోగ్య కేంద్రము చిట్యాల కార్యలయమును సంప్రదించాలని సూచించారు.

## మంథని డివిజన్‌లో యూరియా కొరత లేదు

**మంథని,ఆగస్టు 23 (పీసీడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాఖ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని డివిజన్ లో యూరియా కొరత లేదని కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి శనివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు.మంథని డివిజన్ లోని ప్రాథమిక సహకార సంఘాలలో యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని సురేందర్ రెడ్డి తెలిపారు.యూరియా బస్తాల కోసం వచ్చే రైతులు పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ జిరాక్స్ పత్రాలను తమ వెంట తీసుకురావాలని కోరారు.మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో రైతులకు యూరియా కోసం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా నిల్వలు సరిపడ ఉన్నాయన్నారు.రైతులు ఏమాత్రం అధైర్య పడవద్దని రైతులకు యూరియా కొరత లేకుండా వ్యవసాయ అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.కొందరు కావాలని యూరియా నిల్వలు లేవని అసత్య ప్రచారాలు చేస్తున్నారని యూరియా కావలసిన రైతులు సహకార సంఘంలో సంప్రదించగలరని కోరారు.యూరియా మంథని నుంచి అక్రమంగా తరలిపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని ఆయన కోరారు..

## మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రికి వినతి పత్రం



**మంథని,ఆగస్టు 23 (పీసీడబ్ల్యూ న్యూస్):**హైదరాబాద్ లోని మంత్రి కార్యాలయంలో శనివారం రోజున మత్స్యశాఖ మంత్రి వాకిడి శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసి మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించిన పెద్దపల్లి జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతికుమార్.ఇప్పటికే ఆలస్యం అయినా ఉచిత చేప పిల్లలను తొందరగా నాణ్యమైన సైజ్ గల చేప పిల్లలను పంపిణీ చేయాలని అదే విధంగా మత్స్య కార్మికులకు కొత్త పథకాలను పెట్టి వారికి అండగా నిలవాలని మంత్రిని కోరగ దానికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం 123 కోట్ల రూపాయలు విడుదల చేస్తుందని ఈ సంవత్సరం నుండి వీలైనంత త్వరగా నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేస్తామని మత్స్యకార్మికులకు నూతన పథకాలకు రూపకల్పన జరుగుతుందని మంత్రి తెలిపారని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోతర వేణి క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు..

## ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది కలిసి చేసే ఆస్థి సంబంధిత నేరాలను గ్యాంగ్ కేసులుగా గుర్తింపు

**గత 10 సంవత్సరాలుగా గ్యాంగ్ నేరాలను గుర్తించండి.**

**అట్టి వ్యక్తులపై గ్యాంగ్ కేసులు నమోదు చేయండి.**

**అధికారులకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశాలు.**

**సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ గ్యాంగ్ కేసులు నమోదు చేయడానికి ముఖ్య ఉద్దేశ్యం అలవాటు పడిన నేరస్తులు,ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తులు కలిసి గ్యాంగ్ గా ఏర్పడి,వివిధ రకాల ఆస్థి సంబంధిత నేరాలకు పాల్పడుతున్నారని, వీరి నుండి సమాజాన్ని రక్షించాలని, భవిష్యత్తులో తిరిగి ఇలాంటి నేరాలు చేయకుండా నివారించడమే ఈ గ్యాంగ్ కేసుల ముఖ్య ఉద్ధేశ్యం అన్నారు. నూతన చట్టాలను అనుసరిస్తూ, తెలంగాణ రాష్ట్ర డి.జి.పి జితేందర్ ఐపిఎస్ ఆదేశానుసారం,గడిచిన 10 సంవత్సరాలలో ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తులు కనీసం రెండు నేరాలలో పాల్గొన్నట్లయితే వారిపై గ్యాంగ్ కేసులను నమోదు చేయాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించడం జరిగింది. ఈ గ్యాంగ్ కేసులు నాన్ బెయిలబుల్, న్యాయస్థానం ముందు నిందితులకు 7 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష, జరిమానా కూడా విధించడం జరుగుతుందన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు,రాజీవ్ యువ వికాస్, కొత్త ఆసరా పెన్షన్‌లు వెంటనే అమలు చేయాలి...

- డిమాండ్ చేస్తూ కొత్తపల్లి రూరల్ బిజెపి శ్రేణుల ధర్నా...







**కరీంనగర్ రూరల్,ఆగస్టు23(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస్, కొత్త ఆసరా పెన్షన్ లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రోజున కొత్తపల్లి రూరల్ బిజెపి మండల శాఖ అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి కుంట తిరుపతి మాట్లాడుతూ మోస పూరిత హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందన్నారు. నిరుపేదలను కాంగ్రెస్ సర్కార్ తీవ్రంగా మోసం చేసిందన్నారు. నిరుపేదల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే స్పందించి అర్హులైన ప్రతీ పేదవారికి ఇందిరమ్మ గృహం, దరఖాస్తు చేసుకున్న నిరుద్యగులందరికీ రాజీవ్ యువవికాస్ లబ్ది చేకూర్చాలన్నారు. వితంతువులు, వికలాంగులు కొత్త పెన్షన్ లు మంజూరు కోసం నిరీక్షి స్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షాన ప్రజలను మమేకం చేసి ఉద్యమించడానికి బిజెపి సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ వేముల అనిల్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు కడార్ల రతన్ కుమార్, సీనియర్ నాయకులు జవ్వాజి రమేష్, సోమినేని కర్ణాకర్,బోనాల నరేష్ ,కదారి శ్రీనివాస్,పోర్తి అనిల్ కట్ల శ్రీనివాస్ బైరెడ్డి వంశీ,మెరుగు మల్లేశం బోయినీ మహేందర్, ఉప్పు ప్రశాంత్, ఆరే నరేష్, చిన్నబోయిన శ్రీనివాస్, సంపత్ చారి, జిందం సుకుమార్, బోనాల అంజన్న, నార్ల రాములు,కట్ల వెంకటేష్, తదితరులతోపాటు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఏసీబీకి పట్టుపడ్డ సీఐ, కానిస్టేబుల్

- ఏసీబీ వళ్లలో పోలీస్ చాపలు..
- సమాజంలో చెదరని మచ్చల మారుతున్న అధికారులు..





**డోర్నకల్ ఆగస్ట్ 23 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** సమాజంలో ప్రభుత్వ ఉద్యోగులలో ఉన్నతమైన స్థానం, కలిగి ఉండే ఉద్యోగులలో పోలీస్ శాఖ ఒకటి, అలాంటి శాఖలో పనిచేస్తున్న సిఐ రాజేష్ నాయక్, కానిస్టేబుల్ రవి ఓ బెల్లం వ్యాపారి వ్యక్తి నుంచి 50,వేలు లంచం రూపంలో డిమాండ్ చేయగా ఆ వ్యక్తి ఏసీబీ అధికారులను, సంప్రదించారు. ఈ క్రమంలో 30 వేలు డోర్నకల్ పట్టణంలోని ఎస్సీ, బీసీ కాలనీలో తన నివాసంలోని తీసుకుంటున్న క్రమంలో రెడ్ అండ్ గా పట్టు పడ్డారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు డీఎస్పీ సాంబయ్య మాట్లాడుతూ మే నెలలో ఈ నెల మొదటి వారంలో అక్రమంగా బెల్లం తరలిస్తున్నారని కేసు నమోదు చేయగా స్టేషన్ బెల్ మంజూరు కోసం లంచం అడుగుతున్నారని బాధితుడు 24వ తారీఖున ఏసిపి కార్యాలయానికి సంప్రదించారని ఆయన అన్నారు. శనివారం 30 వేల తో పాటు తన నివాసంలో ఉన్న లక్ష 25 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. సిఐ రాజేష్, గన్మెన్ రవిల ను అదుపులో తీసుకొని ఏసిపి కోర్టుకు హాజరుపరచఉన్నట్లు ఎసిపి అధికారి డీఎస్పీ సాంబయ్య తెలిపారు.

## డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

- డ్రైనేజీ సమస్యల పరిశీలన, పరిష్కారం.







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఈరోజు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ హెచ్ ఎమ్ డబ్ల్యూ ఎస్ శాఖ మేనేజర్ అరుణ్, గోవింద్, హెచ్ ఎమ్ డబ్ల్యూ ఎస్ జావిద్ లతో కలసి కాలనీలలో డ్రైనేజీ సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా జేపీ కాలనీలోని రోడ్డు నెంబర్ 4 లో డ్రైనేజీ జామ్ అవ్వడం వల్ల మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుంది, అంతే కాకుండా పక్కనే ఉన్న హై ఓల్టేజ్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ మురుగు నీరు చేరడంతో ట్రాన్స్ఫార్మర్ చుట్టూ విద్యుత్ షాక్ తగులుతుంది.విద్యుత్ శాఖ వారితో మాట్లాడిన కార్పొరేటర్ గారు కరెంటు నిలిపివేసి జి హెచ్ ఎమ్ సి పారిశుధ్య కార్మికులతో డ్రైనేజీ పూడికతీత పనులు చేయించి మురుగు నీరు రోడ్లపై ప్రవహించకుండ చేయడం జరిగింది. అంబేద్కర్ కాలనీలో మైనారిటీ ఫంక్షన్ హాల్ సమీపంలో డ్రైనేజీ సమస్య వల్ల మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో కార్పొరేటర్ గారు పారిశుద్ధ్య కార్మికులతో పూడికతీత పనులు చేయించి, సమస్యను పరిష్కరించడం జరిగింది.అలాగే శాంతి నగర్ కాలనీలో డ్రైనేజీ బ్లాకేజి వల్ల మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుందని,డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని కార్పొరేటర్ తొలగింపజేయడం జరిగింది.అనంతరం జాతీయ రహదారికి పక్కన గల ప్రభుత్వ గెస్ట్ హౌస్ ముందు రోడ్డులో వర్షపు నీరు నిలిచి ఉండటం వల్ల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని వెంటనే పూడికతీత పనులు చేపట్టి మురుగు నీరు రోడ్లపై ప్రవహించకుండా చేయాలని కార్పొరేటర్ హెచ్ ఎమ్ డబ్ల్యూ ఎస్ మేనేజర్ అరుణ్ కుమార్ ని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్ ఎమ్ డబ్ల్యూ ఎస్, ఎస్ బి మేనేజర్ అరుణ్ కుమార్, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ గోవింద్, హెచ్ ఎమ్ డబ్ల్యూ ఎస్ ఎస్ బి జావిద్ స్థానిక కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొన్న వారికి జ్ఞాపికలు అందజేసి సన్మానించిన మాదిరి పృథ్వీరాజు

- హనుమాన్ మందిరంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న వారిని అభినందనలు






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గంలో గల గౌతమ్‌నగర్ మరాఠా సేనతో పాటు ఇతర మహిళల ఆధ్యాత్మిక సేవలను గుర్తించి సన్మానించడం ద్వారా, సమాజంలో సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో భక్తి,సేవా భావాలను పెంపొందించడం,తరువాతి తరాలకు మంచి విలువలను అందించడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గౌతమ్ నగర్ మరాఠా సేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు పని గంటలు తగ్గించాలి

- మున్సిపల్ కార్మికులు విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- కార్మికులకు వేతనాలు పెంచకపోతే భవిష్యత్తులో మరో పోరాటం
- కార్మికులతో ఈఎస్ఐ పీఎఫ్ లేకపోతే ఎలా పని చేయాలి
- మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**మున్సిపల్ కార్మికులకు పని గంటలు తగ్గించాలిని, మున్సిపల్ కార్మికులను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం. కార్మికులకు వేతనాలు పెంచకపోతే భవిష్యత్తులో మరో పోరాటం నిర్వహిస్తామని కార్మికుల ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని రిమాండ్ చేశారు ఈరోజు స్థానిక పటాన్చెరు పట్టణంలో అంబేద్కర్ భవన్లో మున్సిపల్ జిల్లా 5 వ మహాసభల సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమాదేవి సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి,సాయిలు కోశాధికారి కే, రాజయ్య నాయకులు యాదగిరి, నాగేశ్వరరావు,సువర్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**● స్నేహమేర జీవితం స్నేహమేరా శాశ్వతం**



**నర్సంపేట ఆగస్టు 23(పిసిడబ్ల్యూ న్యూస్):** బాల్య స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మిత్ర బృందం ఖానాపూర్ మండలం అశోక్ నగరు గ్రామానికి చెందిన ఎల్ది సారయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. 2001-2002 బ్యాచ్ చెందిన తనతోటి బాల్యంలో చదువుకున్న మిత్రులు మృతుని కుటంబానికి తమకు తోచిన విదంగా 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. 2001-2002 బ్యాచ్ చెందిన మిత్రులు అందరు ఎవరి కుటుంబంలో అయినా శుభ అశుభ కార్యక్రమం ఏమి జరిగిన అందరు తమకు తోచిన విదంగా ప్రతి కుటుంబానికి తమ బాధ్యతగా 10,000 రూపాయలు అందిస్తూ మానవత్వం చాటుకుంటున్నారు. ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు కూటుంబ సభ్యులు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుర్ర రమేష్, బసనబోయిన సోమన్న, చిలుకల కుమార్, సుంకరబోయిన మల్లేష్, గోవింద్ రాంబాబు, బొడ్డుపెల్లి రవి మరియు మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన నల్లు సుధాకర్ రెడ్డి



**కురవి ఆగస్టు 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ జిల్లా గాజుల రామారంలోఈ నెల 20నుండి 22వరకు సిపిఐ రాష్ట్ర వ4వ మహాసభలు జరగగా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నల్లు సుధాకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన ఈయన పార్టీ కుటుంబం నుండి సిపిఐ లో చేరి ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువజన, రైతు సంఘాల లో పనిచేసి,పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు కురవి మండల కార్యదర్శిగా, నియోజక వర్గ కార్యదర్శిగా అనేక ఉద్యమాలునడిపి, పార్టీనీ క్రియాశీలకంగా తీర్చిదిద్దారు ఇటీవల మిత్ర ధర్మంగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ ఆత్మ కమిటీ చైర్మన్ గా నియమించారు ఈక్రమం నాల్గో సారి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక కావడం పట్ల పార్టీ శ్రేణులలో హర్షతిరేకాలు వ్యక్తమయ్యాయిఈసందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ నాయకత్వం నాపై ఉంచిన బాధ్యతను వమ్ము చేయకుండా,అన్ని మండలలోపార్టీని బలోపేతం చేస్తూ, పార్టీ ప్రతిష్ట పెంచ డానికి కృషి చేస్తానని అన్నారు.

# కర్షక సేవ సహకార సంఘంలో రైతులకు యూరియా పంపిణీ



**మహబూబాబాద్ జిల్లా,కురవి ఆగస్టు23 (పి.సి.డబ్ల్యూ న్యూస్):**కురవి మండల కేంద్రంలో కర్షక సేవ సహకార సంఘంలో రైతులకు యూరియా పంపిణీ ప్రక్రియ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి మాడిశెట్టి నరసింహస్వామి,డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, ఏడిఏ విజయచంద్ర, మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహరావు,లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి నరసింహస్వామి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వచ్చిన యూరియా అందరికీ అందేలా ఏర్పాట్లు చేసి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,ప్రభుత్వం నుండి వచ్చిన యూరియాను వెంట వెంటనే సూచనల ప్రకారం అందించడం జరుగుతుందని,కురవి కర్షక సేవ సహకార సంఘం లో వచ్చిన (444) యూరియా బస్తాలను పంపిణీ చేయడం జరుగుతుందని, అలాగే నేరెడ గ్రామంలోని కేంద్రంలో (222) బస్తాల యూరియా పంపిణీ పూర్తి అయ్యిందని, ప్రభుత్వం నుండి వచ్చిన వెంట వెంటనే రైతులకు క్రమ పద్ధతిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించడం జరుగుతుందని నరసింహస్వామి అన్నారు.ప్రత్యేక అధికారి వెంట సంబంధిత వ్యవసాయ శాఖ సిబ్బంది లయ, రమ్య, దేవ, జయశ్రీ, రెడీయా విజేందర్, జితేందర్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతం దిశగా అడుగులు

**నర్సంపేట, ఆగష్టు 23, (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో అన్ని నియోజకవర్గాల ముఖ్య నేతలతో పార్టీ ఉపాధ్యక్షులు,టీటీడీ బోర్డు సభ్యులు "బొంగునూరు మహేందర్ రెడ్డి" విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి కార్యచరణ సూచించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నర్సంపేట నియోజకవర్గ నాయకులు "మేరుగు శివకోటి యాదవ్"అలాగే ఈ సమావేశంలో లితెలంగాణ రాష్ట్ర ఇంచార్జి ఎన్ శంకర్ గౌడ్ , ప్రచార కార్యదర్శి శ్రీ సాగర్ , గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ శ్రీ రాజలింగం , జనరల్ సెక్రటరీ దామోదర్ రెడ్డి పాల్గొని పార్టీ బలోపేతంపై నియోజకవర్గాల ముఖ్య నేతలకు పలు సూచనలు సలహాలు చేశారు.




# లయన్స్ క్లబ్ భవనంలో అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం





**● ముఖ్య అతిధిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్**

**మహబూబాబాద్, ఆగస్ట్.23(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ప్రతి గర్భిణీ స్త్రీ తన గర్భస్థ శిశువుకు హెచ్ఐవి మరియు సిఫిలిస్ సోకకుండా ఉండాలంటే గర్భము దాల్చగానే ఒకసారి, మరియు 7 నుంచి 8 నెలల గర్భ కాలములో మరొకసారి తప్పకుండా హెచ్ఐవి మరియు సిఫిలిస్ పరీక్షలు మీ దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా అంగన్వాడీ టీచర్లకు స్థానిక లయన్స్ క్లబ్ భవనం లో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథో డ్ విచ్చేసి మాట్లాడుతూ ఈ శిక్షణ యొక్క ప్రధాన ఉద్దేశ్యం గర్భిణీ స్త్రీలను అంగన్వాడీ కేంద్రాల వద్ద తప్పనిసరిగా నమోదు చేసి వారికి అవసరమైన పౌష్టికాహారాన్ని అందించడం, హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు ప్రసవ సమయంలో గాని, పాలు పట్టే సమయం లో హెచ్.ఐ.వి రాకుండా నిరోధించుటకు గర్భిణీ గా వున్నప్పటి నుండి ఆంటీ రెట్రో వైరల్ మందులు వాడటం వలన పుట్ట బోయే బిడ్డకు హెచ్ఐవి రాకుండా కాపాడవచ్చని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి వారిచే జారీచేయబడిన శుభవార్త కరపత్రం విడుదల చేశారు. ప్రోగ్రాం అధికారి లెప్రసి, ఎయిడ్స్ డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు గ్రామస్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు, గర్భిణీ స్త్రీలను సకాలంలో వైద్య పరీక్షలకు, అవసరమైన చికిత్సకు ప్రోత్సహించాల్సిన బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ ద్వారా అంగన్వాడీ టీచర్లు సమాజంలో అవగాహన పెంపొందిం చడంతో పాటు, రాబోయే తరాలను హెచ్ఐవీ రహితంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించగలరని తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్ కుమార్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఎంపిహెచ్ఈ ఓ లోక్య, తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, సిఎస్ఓ సారయ్య, ఎస్ఎస్కే మేనేజర్ రమేశ్, ఐసిటిసి కౌన్సిలర్ రమేశ్, అంగన్వాడీ సూపర్వైజర్స్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరించిపోతున్న జానపద కళలను బతికించాలి

**● ప్రభుత్వం జానపద కళాకారుల కోసం జానపద అకాడమీ ఏర్పాటుచేయాలి**

**● తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి ● ఖమ్మంలో ఘనంగా జానపద దినోత్సవ వేడుకలు**







**ఖమ్మం, ఆగస్టు 23 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** అంతరించిపోతున్న జానపద కళలను బతికించాలని, జానపద కళాకారుల కోసం ప్రత్యేక జానపద అకాడమీని ఏర్పాటుచేయాలని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ జానపద దినోత్సవ సందర్భంగా ఖమ్మం నగరంలోని సంజీవరెడ్డి భవనంలో శనివారం జానపద దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం, కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జానపద కళాకారులు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోలూరి రాము అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు హుస్సేన్, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి లు ముఖ్య అతిథులుగా విచ్చేసి వారు మాట్లాడుతూ.. జానపద కళాకారులకు ప్రభుత్వం తక్షణమే జానపద అకాడమీ ఏర్పాటుచేసి అంతరించిపోతున్న జానపద కళలను బతికించాలని కోరారు. 1848 సంవత్సరంలో మిలియన్ థామస్ ఫోక్ లిటరేచర్ అనే పదాన్ని కనుగొని జానపద దినోత్సవంగా ప్రకటించారు. ఆగస్టు 22ను ప్రపంచ జానపద దినోత్సవంగా ప్రకటించి అన్ని జిల్లాలలో జానపద జాతరను నిర్వహించాలని ప్రభుత్వానికి విన్నవించారు. కాంగ్రెస్ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు వంగపండు పుల్లారావు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జానపద కళాకారులు నంద్యాల నాగేశ్వరరావు, కొచ్చర్ల గురవయ్య, కర్ష పుల్లయ్య, అద్దంకి నరసింహారావు, బొడ్డు నాగేశ్వరావు, పెద్దపాక విజయ్, డప్పు శ్రీకాంత్, డోలక్ నరేష్, ఉపేందర్, వంశీ బాయ్ తదితరులు పాల్గొన్నారు.



# నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతులనే వాడాలని ఆర్బిట్ విద్యార్థుల ప్రతిజ్ఞ

**హన్మకొండ ఆగస్టు 23(పిసిడబ్ల్యు న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం లోని ఎల్లాపూర్ శివారులో గల ఆర్బిట్ ఇ- టెక్నో పాఠశాల ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల గురించి విద్యార్థులచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి మరియు పాఠశాల డైరెక్టర్ హారిక భగవాన్ రెడ్డి లు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి మాట్లాడు తూ ఆర్బిట్ ఇ-టెక్నో పాఠ శాలలో ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రుల ఉత్స వాల సందర్భంగా మట్టి వినాయకుని పెట్టి పూజించడం ఆనవాయి తిగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న వినా యక ఉత్సవాలలో భాగంగా రంగుల రసాయ నాలతో చేసిన వినాయక విగ్రహాలు ప్రతిష్టిస్తే, పర్యావరణాన్ని, భూమిని మరియు నీటిని కలుషితం చేస్తున్నాయని, దీనివల్ల భావితరాల వారికి హాని కలుగుతుందని వివరించా రు. మట్టితో చేసిన వినాయక విగ్రహాలను ఉపయోగించుకోవడం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్స వాల సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలు పెట్టి పూజించే విధంగా ప్రజలలో సామా జిక స్పృహను ప్రతి ఒక్కరు కలిగించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 600 మంది విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లి దండ్రులతో పాటు, తమ చుట్టు పక్కల వారు మట్టి వినాయక విగ్రహాలు పెట్టు కొని పూజించాలని తెలుపుతూ ఉత్తరాలు రాశారని, కాలుష్య రహిత వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని లేఖల ద్వారా విద్యార్థులు కోరి నట్లు తెలిపారు. ప్రజలలో ఈ విధమైన మార్పును తీసుకురావడం కోసం గత 14 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పాఠశాల అకాడమిక్ ఇంచార్జ్ వాసుదేవరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మధుకర్, సారంగపాణి, జావిద్ ఖాన్, వెంకటేష్, రాజేష్, శివ, రాహుల్ రాజ్, మహేష్, చంద్ర మోహన్, మురళీ కృష్ణ, ప్రశాంత్, శ్రీనివాస్, అబ్దుల్ ఖాన్, సాయిల్యాణ్, కళ్యాణి, వహీదా బేగం, షర్మిల, స్వర్ణలత, రూపా దేవి, శ్వేతా రెడ్డి, శ్వేత, ప్రవలిక, కళ్యాణి ,రజిత, రాధిక మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆగస్టు 29న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

**- జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్**

**పెద్దపల్లి, ఆగస్టు -23 (పిసి డబ్ల్యూన్యూస్):** ఆగస్టు 29న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి లో ఖాళీగా ఉన్న 2 సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (1 గైనకాలజిస్ట్, 1 ఆర్థోపెడిక్స్) మంథని సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 1 గైనకాలజిస్ట్ పోస్టు, సుల్తానాబాద్ లో ఖాళీగా ఉన్న 1 పిడియాట్రీషియన్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఆగస్టు 29న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు.ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 8499061999, 9491481481 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం...

● నర్సంపేట పట్టణంలో అస్తవ్యస్తంగా మారినటువంటి డ్రైనేజీ వ్యవస్థ ● పారిశుద్ధ్య పనులు వెంటనే పూర్తి చేయాలి ● బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్










**నర్సంపేట ఆగష్టు 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ కె. భాస్కర్ కి నర్సంపేట పట్టణంలోని పలు వార్డులో ఉన్న సమస్యల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, నర్సంపేట పట్టణంలో పలు వార్డులలో మిషన్ భగీరథ ద్వారా చేసినటువంటి సగం సగం పనులు ద్వారా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది, అభివృద్ధి పేరుతో డ్రైనేజీ వ్యవస్థ మంచిగా ఉన్న దగ్గరనే దానిని కూలగొట్టి కొత్త డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేయడం జరిగింది కానీ కొన్ని ముఖ్యమైన కూడలి లో చిన్నపాటి వర్షానికే డ్రైనేజీ లోని నీళ్లు చెత్తాచెదారం మొత్తం కూడా రోడ్డు పైకి రావడం జరుగుతుంది,దీని ద్వారా అక్కడ ఉండే ప్రజలకు మరియు బాటసారులకు చాలా ఇబ్బంది కరంగా మారుతున్నాయి, అలాంటి ప్రాంతాలలో వెంటనే డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని, ఈ వర్షాకాల సమయంలో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున పట్టణంలోని చాలా ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు మొత్తం అస్తవ్యస్తంగా మారడం జరిగింది, అందుకుగాను కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టి ఈ పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేయించి, మురికి కాలువలను శుభ్రంగా ఉంచి బ్లీచింగ్ చేయడం వలన చాలామంది ప్రజలు సీజనల్ వ్యాధులనుండి కాపాడవచ్చని విజ్ఞప్తి చేశారు,**సమస్యలు ఉన్న ప్రాంత వివరాలు** 1, చింతల నరేందర్ ఇంటిదగ్గర( పాత 21వ వార్డు) 2, గాంధీ విగ్రహానికి పక్కన (పాత 21 వ వార్డ్) 3,సర్వాపురం సతీష్ కిరాణం పక్కన ( పాత 4వ వార్డు) 4, అంబేద్కర్ సెంటర్ నుండి అరవింద థియేటర్ వరకు ( పాత 14వ వార్డు) 5, ఎస్ బాంక్ పక్కన గల్లీ ( పాత 15 వ వార్డ్)6,అమరావతి గల్లీ మూల మీద (పాత 22 వ వార్డు)7,యూనియన్ బ్యాంకు ( పాత ఆంధ్ర బ్యాంకు ) (19 వ వార్డ్ ) 8,పోలీస్ స్టేషన్ పక్కన గల్లీ ( పాత 21వార్డు ) 9,కోలా మహేందర్ ఇంటి పక్కన ట్రాన్స్ఫార్మర్ దగ్గర ( పాత 23వ వార్డ్ ) 10, పాకాల రోడ్డు లీల హాస్పిటల్ నుండి సమ్మారావు బిల్డింగ్ వరకు ఉన్న డ్రైనేజీ చిన్నపాటి వర్షానికి చెరువుల తలపిస్తుంది (పాత 15వ వార్డు) 11, 13వ వార్డులోని గోల్డ్ స్మిత్ గల్లి నుండి బూస సంపత్ ఇంటి వరకు డ్రైనేజీ మొత్తం రోడ్డుపై పారుతుంది( పాత 13వ వార్డ్ )మీరు నర్సంపేట పట్టణంలో దోమల బెడదా తగ్గడానికి స్ప్రే పిచికారి చేయించి మురికి కాలువలను రెండు రోజులకు ఒకసారి శుభ్రంగా ఉండే విధంగా చూసి మరియు రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి వాడలో బీచింగ్ పౌడర్ చల్లించిలి నర్సంపేట పట్టణ ప్రజల యొక్క ఆరోగ్యాలను సీజనల్ వ్యాధుల నుండి గట్టెక్కించవలసి ందిగా భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ శాఖ తరపున మున్సిపల్ కమిషనర్ ని కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు మల్యాల సాంబమూర్తి నర్సంపేట పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్,చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయుటకు పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం

● జి.భవాని చంద్ర జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సంగారెడ్డి.






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**జాతీయ న్యాయ సేవాధికార సంస్థ,రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ నందు సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. భవాని చంద్ర, ఆగస్టు 23 తేదీ రోజున పోలీసు అధికారులతో నవంబర్ నేల 13 వ తేదిన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించుటకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. భవాని చంద్ర మాట్లాడుతు,రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు,భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు.క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసు కుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు. పోలీస్ అధికారులు రాజీవ్ చేయదగ్గ కేసులలో కక్షిదారులకు జాతీయలోక్ అదాలత్లో కేసులను పరిష్కారం చేనుటకు సంపూర్ణ సహకారం అందించాలని సమావేశంలో తెలియజేయడం జరిగింది, అదేవిధంగా న్యాయ వదులు సైతం సంపూర్ణ సహకారం అందించి, సంబంధిత రాజు చేదగ్గ కేసులలో కక్షి దారులకు పెద్ద మొత్తం లో నష్టపరిహారం వచ్చేలా కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.భవాని చంద్ర తో పాటు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.అనిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.ధన లక్ష్మి ,ప్రత్యేక మొబైల్ కోర్టు న్యాయ మూర్తిడి.దుర్గా రాణి, డిఎస్పీలు సత్తయ్య, సురేందర్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి డి సి ఆర్ బి,సి.ఐ లు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అధికారులు, ఎక్సైజ్ ఎస్సైలు,కోర్టు కానిస్టేబుళ్లు, తదితరులు,పాల్గొన్నారు.

## నర్సాపూర్ ఐకెపి మండల సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన 17వ వార్షిక మహాసభ

● మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్న రాష్ట్ర జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డా.తల్వార్ మల్లేశం



**మెదక్ జిల్లా,ఆగస్టు 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మెదక్ జిల్లా నర్సాపూర్ లో ఐకెపి మండల సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఫామ్ డా.తల్వార్ మల్లేశం,ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాన్ ఫామ్ సబ్జెక్టు ద్వారా బ్రాకెట్ పౌల్ట్రీ మదర్ బోర్డ్ ఫిష్ రిటైల్ అవుట్లెట్ సోలార్ ప్లాంట్ మేక గొర్రె పొట్టేళ్ల పెంపకం అభివృద్ధి గురించి డ్వాక్రా సభ్యుల తో సమీక్షిస్తూ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు,ఐసిడిఎస్ సిడిపిఓ హేమ భార్గవి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యము పోషకాహారం రక్తహీనత జెండర్ అంశాల గురించి సభ్యులకు వివరించారు ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామ సంఘాల్లో చిన్న సంఘాల్లో ఉన్న సభ్యురాలు సాధించిన స్వయం ఉపాధి అభివృద్ధి విజయాలను వారు సభ్యులకు తెలియజేశారు.ఈ సమావేశంలో ఉత్తమ ఫలితాలు సాధించి మిగతా వారికి ఆదర్శంగా ఉన్నటువంటి మహిళలను సన్మానించడం జరిగింది.గత దశాబ్ద కాలం పాటు నర్సాపూర్ మండల సమైక్యలో ఏపీఎంగా విధులు నిర్వహించి మండలాన్ని రాష్ట్రంలో ఉన్నత శిఖరాలలో ఉంచడంలో తన వంతు కృషి అందించినటువంటి ఎపియం మార్గం గౌరీ శంకర్ కి సిఏలు, గ్రామ సంఘాల లీడర్లు, మండల సమైక్య లీడర్లు, ఆఫీస్ సిబ్బంది, సీసీలు అందరూ ఘనంగా సన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డా.మల్లేశం తో పాటు సిడిపిఓ హేమా భార్గవి, శ్రీనిధి ఆర్ఎం గంగారం, నర్సాపూర్ ఎపిఎం సంగమేశ్వర్, చిలప్ చెడు ఏపీఎం మార్గం గౌరీ శంకర్,డి. ఎం.జి దత్తాత్రి సీసీలు దేవి సింగ్ రవీందర్ ఆంజనేయులు ప్రవీణ భాగ్య సమత అకౌంటెంట్ మల్లేశం ఆపరేటర్ సురేష్ అటెండర్ లక్ష్మి జెండర్ చింతల లక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు సుమలత మౌనిక జ్యోతి గ్రామ సంఘాల పదాధికారులు ఇతరులు పాల్గొన్నారు.

## మేజర్ యాక్సిడెంట్ అజార్డ్స్ కెమికల్స్ కంపెనీల ఆఫ్ సైట్, ఆన్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్లను సమీక్షించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కి మెమోరండం సమర్పించినదరాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర యువజన సంఘాల సమితి తెలంగాణ రాష్ట్రం డా.కూన వేణుగోపాలకృష్ణ ● రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర యువజన సంఘాల సమితి తెలంగాణ మెట్టు శ్రీధర్ ● వజ్రభారతి తెలంగాణ రాష్ట్ర బ్యూరో డా.ఏర్పుల శ్రీనివాస్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా సంగారెడ్డి జిల్లాలో ప్రమాదకర పరిశ్రమల అత్యవసర ప్రణాళికల సమీక్ష అగ్నిమాపక భద్రతా నిబంధనల ఉల్లంఘన కారణంగా సంభవించిన పారిశ్రామిక పేలుళ్లపై సిగాచి ఇండస్ట్రీస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కి వినతి పత్రం అందజేసిన డా. కూన వేను, మెట్టుశ్రీధర్,డాక్టర్ ఏర్పుల శ్రీనివాస్, ఇటీవలసంగారెడ్డి జిల్లాలోని సిగాచి ఇండస్ట్రీస్‌లో ఇటీవల జరిగిన పారిశ్రామిక పేలుళ్లపై తీవ్ర ఆందోళనను తెలియజేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ విషాద సంఘటనలో అమాయకుల ప్రాణాలు కోల్పోవడం భద్రతా చర్యలు అత్యవసర ప్రణాళికలో తీవ్రమైన లోపాలను బహిర్గతం చేసింది.ఇటువంటి సంఘటనలు ఫ్యాక్టరీస్ యాక్ట్, 1948 హజార్డస్ కెమికల్స్ రూల్స్, 1989 ప్రకారం జిల్లాలోని మేజర్ యాక్సిడెంట్ హజార్డ్ (ఎం ఏ హెచ్) పరిశ్రమల ఆన్–సైట్,ఆఫ్–సైట్ అత్యవసర ప్రతిస్పందన ప్రణాళికలను సమీక్షించాల్సిన అవసరాన్ని అడిషనల్ కలెక్టర్ ధృష్టికి తీసుకురావడం జరిగింది,అగ్నిమాపక భద్రత, ప్రమాదకర పదార్థాల నిర్వహణ,అత్యవసర సంసిద్ధత ప్రోటోకాల్‌లపై ప్రత్యేక దృష్టితో, జిల్లాలోని అన్ని ఎం ఏ హెచ్ పరిశ్రమలలో భద్రతా ఆడిట్‌ను నిర్వహించాలని కోరడం జరిగింది,డైరెక్టరేట్ ఆఫ్ ఫ్యాక్టరీస్, ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో సమన్వయం చేసుకుని, అటువంటి అన్ని యూనిట్ల కోసం ఆన్–సైట్, ఆఫ్–సైట్ అత్యవసర ప్రణాళికలను సమీక్షించాలని,ప్రాణాలను ప్రమాదంలో పడేసిన చట్టబద్ధమైన భద్రతా నిబంధనలను ఉల్లంఘిం చిన సిగాచి ఇండస్ట్రీస్‌పై కఠినమైన చట్టపరమైన పరిపాలనాపరమైన చర్యలు తీసుకోవాలని,ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు జరగకుండా నిరోధించడానికి కార్మికులు సమీపంలోని నివాసితుల ప్రాణాలను రక్షించడానికి తక్షణ నిర్ణయాత్మక చర్య చాలా అవసరం. ఈ విషయాన్ని అత్యంత ప్రాముఖ్యత తో పరిగణిస్తారని బాధ్యులపై చర్యలు తీసుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మెట్టుశ్రీధర్, రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ, డా.ఏర్పుల శ్రీనివాస్ కోరడం జరిగింది

## నవంబర్ 02న జరగబోయే మాలల రణభేరి సభ విజయవంతం చేయాలి

● రాజ్యాంగ బద్ధమైన హక్కుల కోసం మాలలు లక్షలాదిగా తరలిరండి ● మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య పిలుపు.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్ లైన్స్ ను పాటించకుండా,రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాలల గొంతు కోసిందని, అగ్రకులాల వారి కంటే మాలలు అభివృద్ధి చెంది అంటరానితనం పోయినట్లుగా రోస్టర్ పాయింట్లను ఈ డబ్యూ స్ కంటే వెనుకకు కేటాయించి మాలలకు విద్య ఉద్యోగాలలో అవకాశాలు దక్కకుండా అణచి వేసే కుట్రకు పాల్పడిందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య విమర్శించారు, శనివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు తో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ సామాజిక వర్గంతో బాయికాడ వారికున్న అనుబంధంతో పాటు వారికి మేలు చేయాలన్న తలంపుతోనే వర్గీకరణ చేశానని పలు సందర్భాల్లో ఆయన చెప్పారని అందుకే సరైన ఎంపరికల్ డేటా తీసుకోకుండా అభివృద్ధి చెందిన కుటుంబాలను పరిగణలోకి తీసుకోకుండా దళితులలోని 41 కులాల వారికి అన్యాయం చేసేలా రోస్టర్ పాయింట్లను కేటాయించారని, ఈ రోస్టర్ పాయింట్లు సవరించడంతోపాటు వర్గీకరణ రద్దు చేయించే వరకు మాలల పోరాటమాగదని చెన్నయ్య పేర్కొన్నారు. నవంబర్ 2 వ తేదీలోగా రోస్టర్ పాయింట్ల ను సవరించి ప్రభుత్వం మాలలకు న్యాయం చేయకపోతే నవంబర్ 2న లక్షలాది మంది మాలలతో హైదరాబాదులో మాలల రణభేరి సభను నిర్వహించి హైదరాబాదును స్తంభింప చేస్తామని చెన్నయ్య హెచ్చరించారు,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి మాలలు కృషి చేస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాలలకు విద్య ఉద్యోగ అవకాశాలను అందకుండా చేసిందని, మాల ఉద్యోగులకు ప్రాధాన్యం లేనివి పోస్టులను కేటాయిస్తున్నారని ప్రభుత్వంలోని నామినేటెడ్ పదవుల్లో కూడా మాలలకు ప్రాధాన్యత లేదని పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలైన దళితులకు 18 శాతం రిజర్వేషన్ పెంచడం, అంబేద్కర్ అభయాస్తం, ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ ,మాల సామాజిక భవనం కేటాయింపు, మాల కార్పొరేషన్ ఏర్పాటు లాంటి ప్రధాన డిమాండ్లతో పాటు రోస్టర్ పాయింట్లను సవరించి మా మాలల కు న్యాయం చేయాలనే డిమాండ్ తో నవంబర్ 2 న చలో హైదరాబాద్ పిలుపునిస్తున్నామని ఆయన పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం సరళ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే లలిత, యూత్ విభాగం అధ్యక్షులు వి సుధాకర్ గ్రేటర్ నాయకులు మరిపల్లి శ్రీకాంత్, జై కుమార్, రాకేష్, బి.రమేష్,ఎల్ల స్వామి, రాఘవేంద్ర, కె.రమాదేవి, బుంగ పద్మ,ఉమాదేవి,కే. రమేష్,దీపక్,మారుతి, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

**పండుగలను భక్తి భావంతో నిర్వహించు కోవాలి**

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల కలెక్టర్లు, జీడబ్ల్యూఎంసి కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు, సమన్వయ సమావేశం**







**హన్మకొండ ఆగస్టు 23(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ సమావేశ మందిరంలో వరంగల్ పోలీస్ కమిషనట్ పరిధి లోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు, జి డబ్ల్యు ఎం సి కమిషనర్, సంబంధిత శాఖ అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ, హిందూ ధర్మ పరిషత్, ముస్లిం మత పెద్ద లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు పోటీ తత్వంతో కాకుండా భక్తి భావంతో నిర్వహించాలని తెలిపారు. గణేష్ మండపాలకు విద్యుత్ శాఖ నుండి అను మతులు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా గణేష్ మండళ్ల నిర్వాహ కులు తప్పని సరిగా పోలీస్ శాఖ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. వాతా వరణం కలుషితం కాకుండా ఉండేందుకు మట్టి వినాయకులు ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించా లని, నవరాత్రి ఉత్సవాల ను భక్తి భావంతో నిర్వహించుకునేలా ఏర్పాట్లను చేసుకోవాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులను కోరారు. గత ఉత్సవాలు అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించు కునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారితో సహకరించాలని కోరారు. గతంలో ఏర్పాటు చేసిన ఉత్సవ మండపాల కు ఎటువంటి అంతరాయం కలిగించకూడదని మండ పాలు భూ..తగాదాలు, వివాదమయ్యే ప్రదేశాలలో అనుమతులు ఇవ్వకూడద ని పోలీసులకు సూచించా రు డీజే సౌండ్ సిస్టం అను మతించకూడదని, మండళ్లు ఏర్పాటు చేసిన చోట్ల, సౌండ్ సిస్టం, నిమజ్జన సమయంలో భక్తి భావనతో కూడిన పాటలను మాత్రమే వేసే విధంగా చూడాలని కోరారు. గణేష్ నిమజ్జనం, మిలాద్ – ఉన్ –నబి ఒకే రోజు రావడం వలన ఎటు వంటి మత సామరస్య దెబ్బ తినకుండా ఉండే విధంగా ముస్లిం సోదరులు సహకరించాలని కోరారు. ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా ఉత్సవాల నిర్వహించుకోవాలని కోరారు. నిమజ్జనోత్సవం అప్పుడు వాహనాల రాక పోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేప ట్టాలని, బారీకేడ్ల ను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన ప్రదేశాల వద్ద చేపట్టాల్సిన చర్యలను అధికారులు సమన్వయం తో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టరు స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమ కొండ జిల్లా పరిధిలో 12 నిమజ్జనం ప్రదేశాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను అధికారులు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని పారిశుధ్యం మండపాల వద్ద మరియు నిమజ్జన ప్రదేశాల్లో విద్యు త్తు ఏర్పాటు, క్రేన్లు ఎటువంటి దుర దృష్టకర సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేం దుకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా భారీకేడ్ల ఏర్పాటు, మత్స్య శాఖ ద్వారా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. నిమజ్జనోత్సవం సందర్భం గా చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ శాఖల అధికారులను సమన్వయం చేస్తూ ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించు కునేలా కృషి చేస్తామన్నారుఈ సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా చర్యలు చేపడతామన్నారు జిల్లాలో 35 వరకు చెరువులు జిల్లా వ్యాప్తంగా ఉన్నాయని అన్నారు. పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేలా కృషి చేస్తామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని గణేష్ నిమజ్జన ప్రదేశంలో ముఖ్యంగా చిన్న వడ్డేపల్లి, పద్మాక్షి టెంపుల్ మున్నగు వరంగల్ జిల్లా పరిధిలో 15, హన్మకొండ జిల్లా పరిధిలో 12 నిమజ్జన ప్రదేశాలలో వివిధ పనుల నిర్వహణకు గాను 18 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని, మూడు విడతల శానిటేషన్ తాగునీటి సౌకర్యం చెరువులో గుర్రపు డెక్కల ను తొలగించడం సిబ్బందికి భోజన సౌకర్యం ఏర్పాటు, హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం విగ్రహాల నిమజ్జ నానికి ఎటువంటి అంత రాయం కలగకుండా ఉండేందుకు క్రెన్లను తగినంత ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం లో హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల ఆదనపు కలెక్టర్లు, డీసీపీలు, ఏసీపీలు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాలపై కలెక్టరేట్‌లో అవగాహన సదస్సు

**- జిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్**

**ఆసక్తి గల నిరుద్యోగులు ఆగస్టు 26 అవగాహన సదస్సు సద్వినియోగం చేసుకోవాలి**

**టామ్ కామ్ ఉపాధి అవకాశాల పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా పరిశ్రమల అధికారి**

**పెద్దపల్లి, ఆగస్టు–23 (పిసిడబ్ల్యూన్యూస్):** ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని లిజిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (TOMCOM) ద్వారా రాష్ట్ర యువతకు సురక్షితమైన చట్టబద్ధమైన విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ విదేశీ నియామకదారులతో అనుసంధానం చేసి, అవసరమైన డాక్యుమెంటేషన్, శిక్షణ, ప్లేస్‌మెంట్ వంటి సదుపాయాలు అందిస్తోందని తెలిపారు.జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (14 – 16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ ( 32.76 – 34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇజ్రాయెల్ లో కన్‌స్ట్రక్షన్ వర్కర్: (19.20 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ – ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( 6 – 10 లక్షలు వార్షిక ప్యాకేజ్)గ్రీస్ – హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (?12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆగస్టు 26న పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకొని టామ్ కామ్‌లో నమోదు చేసుకోవా లని ఆయన కోరారు. టామ్‌కామ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, గది నం. 231 ఆగస్టు 26 వరకు సంప్రదించాలని జిల్లా పరిశ్రమల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బొందయ్య గౌడ్‌కి నివాళులర్పించిన మర్రి రంగారావు - చిలువేరు సమ్మి గౌడ్

**కేసముద్రం ఆగస్టు–23 (పిసిడబ్ల్యూన్యూస్):** మహబూబాబాద్ కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన గంధసిరి బొందయ్య మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు పి ఏ ఎస్ సి చైర్మన్ మర్రి రంగారావు,గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్..అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. సమ్మి గౌడ్ వెంట సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాజులపాటి మల్లయ్య, మాజీ సర్పంచ్ గణపారపు సరిత రమేష్, మాజీ ఎంపిటిసి కోతి కొమురయ్య, వర్దెల్లి బాబు,అంబాల మురళి,కోతి వెంకటరమణ, మునికుంట్ల కన్నయ్య, వర్దెల్లి రాజు,గిరగాని శ్యామ్,చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలు

**● సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**



**గద్వాల్ ఆగస్టు–23 (పిసిడబ్ల్యూన్యూస్):** ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, మిలాద్–ఉన్–నబీ వేడుకలు ఘనంగా నిర్వహించేలా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. శనివారం ఉత్సవాల ఏర్పాట్లను పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్రమాదాలు జరగకుండా తాత్కాలిక రోడ్ల మరమ్మతు పనులను చేపట్టాలన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు. గతేడాది తరహాలోనే ఈసారి కూడా వినాయక నిమజ్జనం, మిలాద్–ఉన్–నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నందున జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం, అంబులెన్స్, తాగునీరు, బారికేడింగ్, ట్రాఫిక్ క్రమబద్దీకరణ, పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కృష్ణా నది (బీచుపల్లి), జమ్మి చెడు, నది అగ్రహారం, జూరాల పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిమజ్జనం రోజుల్లో మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. సోమవారం రోజు అధికారులందరూ క్షేత్రస్థాయిలో సందర్శించుకుని ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు ముదిరించిన పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి విగ్రహాలను వినియోగించాలి అనే పోస్టర్ను కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురిసి చెరువుల కొండలు నిండుగా ఉన్నాయని, నిమజ్జనం సమయంలో ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా చర్యలు చేపట్టాలని, రోడ్లకు ఇరువైపులా చెట్లకు తొలగించాలని అన్నారు. నిమజ్జనం స్థలాల వద్ద బ్యారికేడ్ లతో పాటు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గణేష్ నిమజ్జనం, మిలాద్–ఉన్ – నబీ పండుగలు ఒకేసారి వస్తున్నందున ముందస్తు చర్యలలో భాగంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ప్రతి మండపం వద్ద పోలీసులను నియమిస్తామని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఏఓ భూపాల్ రెడ్డి, డి.ఎస్.పి మొగులయ్య, జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, ఇరిగేషన్ అధికారి శ్రీనివాసరావు, మత్స్య శాఖ అధికారి షకీలా భాను, విద్యుత్ శాఖ అధికారి తిరుపతిరావు, తహసిల్దార్లు ఆర్ అండ్ బి, ఫైర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ జిల్లా కార్యవర్గ సభ్యులు భాశెట్టి హరీష్ పుట్టినరోజు వేడుకలు

**కోరుట్ల ఆగస్టు–23 (పిసిడబ్ల్యూన్యూస్):** టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా జిల్లా కార్యవర్గ సభ్యులు బాశెట్టి హరీష్ పుట్టినరోజు వేడు కలు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు.అధ్యక్షుడు బూ రం సంజీవ్ ,జనరల్ సెక్రెటరీ మహ మ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ అధ్య క్షులు మాసుల ప్రవీణ్, గౌరవ సల హాదారులు దాసం కిషన్ , క్యాషి యర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి పింజరి శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయు ద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్, కుర్ర రాజేందర్ , యా నం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హై మద్, ముత్యాల రమేష్ , ఎండి అ ఫ్రోజ్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్,బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసమేని గణేష్ ఎండి అభిద్, ఓం కార్ శ్రీనివాస్, గట్టేపెల్లి రాజశేఖర్ అమ్ముల ప్రవీణ్ ఎస్పీ రమణ పాల్గొన్నారు.

## బాశెట్టి హరీష్‌కు ఘన సన్మానం



**కోరుట్ల ఆగస్టు–23 (పిసిడబ్ల్యూన్యూస్):** జ్యోతి జాతీయ దినపత్రిక కోరుట్ల ఆర్సి ఇంచార్జ్ ,టియుడబ్ల్యూ జే ఐ జేయు జగిత్యాల జిల్లా కార్యవర్గ స భ్యుడు,బాశెట్టిహరీష్ కి హృద యపూర్వక జన్మదిన శుభాకాంక్ష లు తెలియజేసిన మెట్ పల్లి వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూ న గోవర్ధన్ వారితో పాటు మెట్ ప ల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అ ధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినే టర్ కూన రాకేష్, జగిత్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దోమకొండ ర మేశ్, ముద్దం ప్రశాంత్,దురిశెట్టి దినేశ్,కోరే రాజ్ కుమార్, శ్రీలోక్, మజ్జు,శ్యామ్, చిరంజీవి అన్వర్ శీను తదితరులు పాల్గొన్నారు